17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 29 నవంబర్ 2023
పేజీలు : 10

# 30న వేతనంతో కూడిన సెలవు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28) :

రాష్ట్ర శాసన సభకు ఈ నెల 30 న పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికెరీ ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 30 న గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా ఎన్నికల నిర్వహణలో భాగంగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 29న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ స్థానికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

# ష్...అంతా గప్‌చుప్...

- మూగబోయిన మైక్‌లు
- ముగిసిన ఎన్నికల ప్రచారం
- ఓటర్లకు పెద్ద ఎత్తున మద్యం,డబ్బులు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం...?
- డబ్బులు, మద్యం పంపిణీని ఎన్నికల యంత్రాంగం ఏ మేరకు నియంత్రిస్తుందో చూడాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్28)ః

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది.2023 సాధారణ ఎన్నికల ప్రచార ఘట్టం నవంబర్-28న మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారానికి తెరపడింది. వీధుల్లో మైకుల హోరు, ఇంటింటి ప్రచారం, పాటల సందడి ముగిసిపోయింది. స్థానికేతరులు నియోజకవర్గాలు విడిచి వెళ్లాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది.జిల్లాలోని 4 నియోజకవర్గాలల్లో 61 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈనెల 30న ఎన్నికల సందర్భంగా పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందే ప్రచారం ముగించాల్సిందేనన్న నిబంధన ఉంది. ఇక ఓటర్లను ఎలాగైనా తమ వైపునకు మళ్లించుకునేందుకు అన్ని పార్టీలు ఇప్పటికే తమ వంతు ప్రయత్నాలు చేశాయి.ఇంకా చేస్తున్నాయి కూడా.మిగిలిన కొద్ది గంటల సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

★**అన్నీ బంద్.....!**మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. అలాగే 48 గంటల పాటు మద్యం షాపులను సైతం మూసేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇవాళ (నవంబర్-28న) సాయంత్రం 5 నుంచే 30వ తేదీ సాయంత్రం 5 వరకు సైలెంట్ పీరియడ్‌లో టీవీ, సోషల్ మీడియాలో ప్రకటనలకు అనుమతి లేదని, పత్రికల్లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ (మోడల్ కోడ్ మీడియా కమిటీ) ముందస్తు అనుమతి పొంది ఉండాలని ఎన్నికల అధికారులు వెల్లడించారు. మిగతా 3లో

# ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి

- పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి
- ఎన్నికల విధులకు ఆలస్యంగా వచ్చిన,గైర్హాజరైన తీవ్ర చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్28)ః

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 29న (బుధవారం) ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే ఉద్యోగులందరూ ఉదయం 8:00 గంటలకు ఫెసిలిటేషన్ సెంటర్ కు చేరుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, వెంటనే ఉదయం 9:00 గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని సూచించారు. విధులకు ఆలస్యంగా లేదా గైరాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కల్వకుర్తి ప్రజలు ఎవరికి పట్టం గట్టేరో..!




- 2,41762 మంది ఓటర్లు, 262 పోలింగ్ కేంద్రాలతో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం
- కసిరెడ్డికి కలిసొస్తున్న కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలు
- తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్న ధీమాలో బిఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్
- అసెంబ్లీ బరికి ఆఖరి సారి అన్న సెంటిమెంట్‌తో ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా ఆచారి యత్నం
- విభిన్నతీర్పులకు కేంద్ర బిందువుగా పేరుగాంచిన కల్వకుర్తి ఓటర్లు ఏ అభ్యర్థికి పట్టం గట్టనున్నారోనని స్థానికంగా ఉత్కంఠ



కల్వకుర్తి అసెంబ్లీ బరిలోని ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28):

7 మండలాలు, రెండు మున్సిపాలిటిలతో ఈ యేడాది నవంబర్ 10నాటికి 2లక్షల 41వేల762 మంది ఓటర్లు, 262 పోలింగ్ కేంద్రాలు కలిగిన కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం వరకు విభిన్న తీర్పులకు కేంద్రబింధువుగా పేరుగాంచింది. మిగతా 2లో

# సాధారణ అబ్జర్వర్ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (నవంబరు 28) :

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశారు. మిగతా 2లో

# కల్వకుర్తి ప్రజలు ఎవరికి పట్టం గట్టేరో..!

**మొదటిపేజీ తరువాయి...** ఆమనగల్లు మండలం (మున్సిపాలిటితో కలిపి) లో 15652మంది పురుష ఓటర్లు, 15538మంది మహిళా ఓటర్లు మొత్తంగా 31వేల 190 మంది ఓటర్లు ఉండగా చారకొండ మండలంలో 3547మంది పురుష, 3530మంది మహిళా ఓటర్ల, ఒకరు ఇతర ఓటరుతో కలిపి మొత్తంగా 7వేల78మంది ఓటర్లున్నారు. అదే విధంగా కడ్తాల్ మండలంలో17480మంది పురుష ఓటర్లు, 16462మంది మహిళా ఓటర్లు, ఒకరు ఇతర ఓటరుతో కలిపి మొత్తంగా 33వేల943మంది ఓటర్లున్నారు. కల్వకుర్తి రూరల్‌లో 15633మంది పురుష, 15221మంది మహిళా ఓటర్లతో కలిపి మొత్తంగా 30వేల854మంది ఓటర్లుండగా కల్వకుర్తి అర్బన్‌లో 12527మంది పురుష 12463మంది మహిళా ఓటర్లు, ఒకరు ఇతర ఓటరుతో కలిపి మొత్తంగా 24991 మంది ఓటర్లున్నారు. అదే విధంగా మాడ్గుల మండలంలో 22492మంది పురుష ఓటర్లు, 21383మంది మహిళా ఓటర్లు, నలుగురు ఇతర ఓటర్లతో కలిపి మొత్తంగా 43వేల879మంది ఓటర్లుండగా తలకొండపల్లి మండలంలో 18685మంది పురుష ఓటర్లు, 18091మంది మహిళా ఓటర్లతో కలిపి మొత్తంగా 36వేల776 మంది ఓటర్లున్నారు. వెల్దండ మండలంలో 16677మంది పురుష, 16374మంది మహిళా ఓటర్లతో కలిపి 33వేల 51మంది ఓటర్లున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలో మొత్తం ఓటర్లు 2లక్షల 41వేల762 మంది ఉండగా వీరిలో ఒక లక్షా 22వేల693మంది పురుష ఓటర్లు, ఒక లక్షా 19వేల 62మంది మహిళా ఓటర్లు, 7మంది ఇతర ఓటర్లున్నారు. కాగా గతనెల ఎన్నికల కమీషన్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రధాన రాజకీయపార్టీలతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం నామినేషన్ల ఉపసంహరణల అనంతరం 24మంది కల్వకుర్తి అసెంబ్లీ బరిలో నిల్చారు. దీంతో బరిలో నిల్చిన అభ్యర్థులు,ఆయా పార్టీల నాయకులు ఆయా మండలాల పరిధిలోని గ్రామాలు, తాండాలలో పోటాపోటీగా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయడంతో ఎన్నికల ప్రచారానికి గడువు ముగిసిన మంగళవారం సాయంత్రం 5గంటల వరకు కూడ సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో విభిన్న తీర్పులకు కేందరబింధువుగా పేరుగాంచిన కల్వకుర్తి నియోజకవర్గ ఓటర్లు ఏ పార్టీని ఆధరించనున్నారన్న ఉత్కంఠ స్థానికంగా నెలకొంది.

కసిరెడ్డికి కలిసొస్తున్న కాంగ్రెస్ 6 గ్యారెంటీలు

కల్వకుర్తి అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిల్చిన ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల మద్ధతు సమకూరడంతో పాటు జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలు కలిసొచ్చాయనే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలోని ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్ళినా కసిరెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికి ఆదరించారు. రెండు పర్యాయాలు శాసనమండలి సభ్యులుగా పనిచేసిన కసిరెడ్డి నియోజకవర్గంలోని గ్రామ గ్రామానా తనదైన శైలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రత్యేక గుర్తింపు పొందినప్పటికి ఈ అసెంబ్లి ఎన్నికల్లో బరిలో ఆయనకు మద్ధతుగా ఎంతమంది ఓటువేస్తారో వేచిచూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయన్న ధీమాలో బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్

బడుగు, బలహీనవర్గాల నేతగా రెండు పర్యాయాలు సర్పంచ్‌గా, బీసి కార్పోరేషన్ చైర్మన్‌గానే కాకుండ మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా పనిచేసిన ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఈ ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిల్చారు. తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిదిన్నరేండ్ల కాలంగా అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు దోహదం చేస్తాయన్న ధీమాతో ఉన్న ఈయనకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సొంత క్యాడర్ కలిగివుండడమే కాకుండ ప్రజాసమస్యల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగివున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల మాడ్గుల మండలంలోని కలకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఓకింత చేదు అనుభవం ఎదురైనప్పటికి జైపాల్‌యాదవ్‌కు అన్ని మండలాల్లో బిఆర్ఎస్ క్యాడర్‌తో పాటు ప్రజలు ఘనంగా స్వాగతం పలికి ఆదరించారు. కాగా తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిదిన్నరేండ్ల కాలంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన అర్హతాపరీక్ష పేపర్ల లీకేజీతో వేలాదిమంది నిరుద్యోగులతో పాటు తమకు ఇచ్చిన హామిలను విస్మరించారని ఆర్టీసి ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు బిఆర్ఎస్‌పై గుర్రుగా ఉన్నప్పటికి ఆసారా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, బిసి బంధు లాంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఓట్లతో కల్వకుర్తిలో జైపాల్‌యాదవ్ సునాయసంగా విజయం సాధిస్తారని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ బరికి ఆఖరి సారి అంటూ.. ఓటర్ల ప్రసన్నం కొరకు ఆచారి

కల్వకుర్తి అసెంబ్లీ బరిలో భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటిలో ఉన్న జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి ఇప్పటికే ఐదు పర్యాయాలు అసెంబ్లీ బరిలో నిల్చి స్వల్ప ఓట్లతేడాతో ఓటమికి గురయ్యారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సాగునీటి సాధన ఉధ్యమనేతగా, బీసి నాయకుడిగా గుర్తింపు సంతరించుకున్న ఈయన ఆఖరి సారిగా అసెంబ్లీ బరిలో నిలుస్తున్నానని, ఒక్క అవకాశమిస్తే కల్వకుర్తిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిచూపుతానని ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ముమ్మరంగా శ్రమించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మొన్నటివరకు అంతంత మాత్రంగా వున్న బిజెపి ఈ దఫా అసెంబ్లి బరికి ఈయన నామినేషన్ వేసే సమయంలో గ్రామాలు , తాండాల నుండి తండోపతండాలుగా తరలివచ్చిన సొంత పార్టీ క్యాడర్‌ను చూసినవారంతా బిజెపికి ఇంత బలముందా అని ఒక్కసారిగా అవాక్కయినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కల్వకుర్తి అసెంబ్లి బరిలో వివిధ రాజకీయపార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తంగా 24మంది బరిలో ఉన్నప్పటికి ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్యనే త్రిముఖ పోటీ నెలకొంటుందని, ఇందులో ఏ పార్టీకి కల్వకుర్తి ప్రజలు పట్టంగట్టనున్నారన్నది డిసెంబర్ 3న వెలువడే తీర్పుతో తేటతెల్లమవుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## సాధారణ అబ్జర్వర్ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్

**మొదటిపేజీ తరువాయి...** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ నేతృఎత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. సాధారణ పరిశీలకులు చంద్రకాంత్ కృష్ణా రావు డాంగే ఐఎఎస్, నినమ, ఐఎఎస్, రామ్ కుమార్, ఐఎఎస్, తైతలంగ్ పమేయ ఐఎఎస్ లు ర్యాండమైజెషన్ ను నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలతో కూడిన బృఎందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం కలెక్టర్ భారతి హోలీకేరీ పరిశీలకుల దృఎష్టికి తెచ్చారు. జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3453 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 15,212 మందిని పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృఎందాలను, ఒక దివ్యాంగుల బృఎందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృఎందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మద్యం షాపులు బంద్ చేయాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నవంబర్ 30 వరకు మద్యం షావులు తెరవకూడదని సికింద్రాబాద్ యూనిట్స్ ఎక్సైజ్ సూపరిం డెంట్ పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎస్ హెచ్ ఓ కె.గీతతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ వై జంక్షన్ లో ఉన్న అమెజాన్ లిక్కర్ షావును దగ్గరుండి మూసి వేయించారు. అంతేకాకుండా బెల్టు షావులను అక్రమంగా నడిపిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షావులన్నింటిని సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అధికారులు ఎన్నికల అయ్యేంతవరకు తమ పరిధిలోని వైన్ షావులు ,బెల్టు షావు నిర్వాహకులను పరిశీలిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. షావు బందు చేసి, రహస్యంగా మందు అమ్మితే వారి లైసెన్స్ రద్దు చేయబడుతుందని సూపరిండెంట్ ప్రకటించారు.

# బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన జ్యోతి బాపూలే

**-జ్యోతిరావుపూలే ఆశయాలను నేటితరం యువత కొనసాగించాలి -బీసీల అభివృద్దికి కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావుపూలే - అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28) :బహుజనులకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసి మహానీయుడని, ఆయన ఆశయాలను నేటితరం యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. బీసీలా అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, పూలే ఆలోచనతో ప్రభావితమైన డా.బీఆర్ అంబేద్కర్ భారతదేశ కులవ్యవస్థ మీద ఆధ్యాయనం చేసి భారత రాజ్యాంగాన్ని అందించారన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ తమ జీవితంలో జ్యోతిరావుపూలేను గురువుగా ప్రకటించుకున్నారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మండల అధ్యక్షులు శ్రీనివాస్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం సభ్యులు మద్దెల జంగయ్య, ఎర్రవల్లి రవీందర్, బ్యాగరి అజయ్, బ్యాగరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**● జిల్లా వ్యాప్తంగా వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి ● ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చెయ్యాలని,జిల్లా వ్యాప్తంగా వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల నోడల్ అధికారులను,మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ఈ నెల 30 న, జరిగే పోలింగ్ లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలని అన్నారు. ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని దేశలకంటే యువత ఎక్కువగా ఉన్నారని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని, చైతన్యవంతులై వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పోటోతో ఉన్న ఓటరు కార్డ్ లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డ్ లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని అన్నారు. ఓటర్ ఎపిక్ కార్డు, . ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్ ,బ్యాంక్ /పోస్టఆఫీస్ ( ఫోటో తో ఉన్నవి) పాస్ బుక్ లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, పోటో తో ఉన్న పించన్ పత్రం,ఉద్యోగులకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం /ప్రభుత్వ సంస్థలు /పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ లు జారీ చేసిన పోటో గుర్తిసీపు కార్డ్ , దివ్యంగుల గుర్తిసీపు కార్డ్, చట్ట సభల లో సభ్యత్వన్ని చూపే అధికారిక గుర్తిసీపు కార్డ్ లలో ఎదో ఒక గుర్తింపు కార్డ్ ను తీసుకొని పోలింగ్ స్టేషన్ కి వచ్చి ఓటు వేయాలన్నారు. జిల్లాలోని మొత్తం ఓటర్లు;ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై వివరిస్తూ జిల్లాలోని మొత్తం ఓటర్లు(28,19,067) 28 లక్షల 19వేల 067 మంది వారిలో పురుషులు(14,59,629) 14లక్షల 59 వేల 629 మరియు స్త్రీలు (13,59,057) 13 లక్షల 59వేల 057 మంది థర్డ్ జెండర్ 381 మంది అని తెలిపినారు జిల్లా వ్యాప్తంగా 841 లొకేషన్స్ లో పోలింగ్ స్టేషన్స్ 2439 ఉండగా వీటిలో అర్బన్ పోలింగ్ స్టేషన్స్ 2280 రూరల్ పోలీస్ స్టేషన్ 159 ఉన్నాయని తెలిపినారు .,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా, జిల్లాలో ఐదు నియోజకవరాలకు రిటర్నింగ్ ఆఫీసర్స్ నియామకం, 16 విభాగాలకు నోడల్ అధికారులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పదహారు విభాగాలకు ప్రత్యేకంగా 22 మంది నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల బరిలో 126 మంది అభ్యర్థులు మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపినారు .జిల్లాలోని పోలింగ్ మహిళా, దివ్యాంగులు, మోడల్ పోలింగ్, యూత్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలిలా ఉన్నాయి.జిల్లాలో 2439 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది.. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు మహిళా పోలింగ్ స్టేషన్ల చొప్పున ఐదు నియోజకవర్గాలలో 25 మహిళా పోలింగ్ స్టేషన్లు ఉంటాయని... అందులోని పోలింగ్ కేంద్రాలలో పూర్తిగా మహిళా అధికారులు, సిబ్బంది ఉండి ఎన్నికల విధులు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో దివ్యాంగులుకు ఒకటి చొప్పున ఐదు నియోజకవర్గాలకు ఐదు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని... అందులోని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిగా దివ్యాంగులు ఎన్నికల విధులను నిర్వహిస్తారని... అదే విధంగా యువత కోసం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని... వాటిల్లో సైతం పూర్తిగా యువకులైన ఎన్నికల అధికారులు, సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహిస్తారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. జిల్లాలో మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రతి నియోజక వర్గంలో ఐదు చొప్పున 25 పోలింగ్ కేంద్రాలు ఎర్పాటు చేశామని... ఆ పోలింగ్ కేంద్రాల్లో అందంగా... ఆకర్షణీయంగా అలంకరించి ఉండేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మహిళలు, దివ్యాంగులు, యువత ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు వేయాలని... వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలోని పోలింగ్ మహిళా, దివ్యాంగులు, మోడల్ పోలింగ్, యూత్



మేనేజ్డ్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలిలా ఉన్నాయి. ' మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 49, 125,350, 360, 459, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ 560, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 67, 137, 260, 296, 435, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 222 .' మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 07, 30, 143, 226, 269, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ ? 280, మోడల్ పోలింగ్ కేంద్రాలు 28,55, 77, 235, 243, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 388. ' కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 56, 182, 280, 310, 409, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ 515, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 36, 144, 305, 398, 437, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 173. ' కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం నెంబర్ 14, 39, 70, 353, 358, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ 218, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 13, 173, 271, 352, 407, యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం నెంబర్ 328. ' ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 40, 137, 193, 238, 361, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ ? 391, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 68, 135, 234, 291, 362, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 210. ఉన్నాయని తెలిపినారు .,అన్ని పోలింగ్ కేంద్రాల లో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించనైనదని, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధన ల మేరకు అంగవైకల్యం, అందులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని అలాగే బ్రెయిలీ లిపి లో ఉన్న నమూనా బ్యాలెట్ పై ఓటు వినియోగం పై అంధు లు, ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అలాగే వృద్ధులు, అందులకు ఇప్పటికే గుర్తించిన కేంద్రాలలో వీల్ ఛైర్స్ ఏర్పాటు చేసామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, వివరించారుజిల్లావ్యాప్తంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో బ్యాలెట్ యూనిట్లు,6422 కంట్రోల్ యూనిట్లు,3050 వివి ప్యాట్లు,3373 వినియోగిసున్నామన్నారు. పోలింగ్ సిబ్బంది 12510,మొత్తం 2439 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది 12510, అందులో 2880 మంది పీవోలు, 2860 మంది ఏపీవో లు, 6570 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. మైక్రో అబ్జర్వర్‌లు 200 మంది ఎన్నికల విధులను నిర్వహించడానికి సిద్దము గా వున్నారు అని తెలిపినారు. హోం ఓటింగ్;;హోం ఓటింగ్ 1007 మంది ఓటింగ్ చేశారన్నారు.80 సంవత్సరాల పైబడిన వారు 668 మంది పిడబ్ల్యుడి ఓటర్స్ 339, మంది ఉన్నారు.పోస్టల్ బ్యాలెట్ల ; ఎన్నికలవిధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివిధ కారణాలతో తమ ఓటును వినియోగించు కోలేని సిబ్బంది కి ఓటు వేసుకునే అవకాశం పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ గౌతమ్ తెలిపారు పోలింగ్ ఆఫీసర్స్,ఓపిఒ లు , పోలింగ్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఫెసిలిటిషన్ సెంటర్స్ లో తమ పోస్టల్ బ్యాలెట్ ని వినియోగించుకున్నారని పోలీస్ సిబ్బంది కూడా తమ ఓటు హక్కు ని పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని సాధ్యమైనంత వరకు ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ అత్యధికంగా ఉద్యోగస్తులు వినియోగించుకున్నారని తెలిపినారు.పోస్టల్ బ్యాలెట్లు 2018 లో 3154 తీసుకొనగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 6368 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగిచుకొన్నారు అని తెలిపినారు .జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఏర్పాటు చేసిన 2439 పోలింగ్ స్టేషన్లలో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్ 135 వున్నాయి అని వీటి లింకును రిటర్నింగ్ అధికారులు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలకు కు అనుసంధానం చేశారు. 369, రూట్స్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు.ఎపిక్ కార్డ్స్,, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్,,ఎపిక్ కార్డ్స్3,72,758 కార్డ్స్ ఇప్పటి వరకు పంపిణి చేసాము అని అలాగే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ 90 శాతం పంపిణి5 జారింది అని తెలిపినారు.ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి , పోలీస్ టీమ్స్ తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన వాటి వివరములు,ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు జిల్లా లో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన (నగదు ,ఆభరణాలు, బంగారం మొత్తము విలువ ) 60, కోట్లు 82 లక్షల 93 వేల 018 రూపాయల్లో, నగదు : 36,13,52,308, బంగారం, వెండి మిగతా ఇతరత్ర విలువైన వస్తువులు : 24,69,40,710, స్వాధీనం చేసుకొని అలాగే ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ ఆధ్వర్యంలో రెండు లక్షల పది హేడు వేల డెబై మూడు (2,29,214) లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 1,292 కేసులు నమోదు 598 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని... ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, పోలీస్ టీమ్స్ రానున్న 48 గంటల పరిధి లో ఇంకా టీమ్స్ అవసమైన మేరకు పెంచుతాము అని .మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.పట్టుకున్న నగదు తీసుకునేందుకు గ్రీవెన్స్ కమిటీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనల ప్రకారం ఎవరూ కూడా రూ.50వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణం చేయొద్దని,అన్నారు.. జిల్లాలో పోలీసులు ఎఫ్ఎస్టీ బృందాలు తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ జ-12 లో గ్రీవెన్స్ కమిటీ పరిశీలి స్తుందని, తెలిపారు.మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ?-36 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ జిల్లాలోని ద్వారా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 18 నుండి 19 సంవత్సరాల ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువకులు సంఖ్య 59,213 ,.ఓటింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో లైన్ తెలుసుకోవడానికి క్యూ లైన్ తెలుసుకొనుటకు యాప్ తయారు ద్వారా తెలుసుకోవచ్చును అదే విధంగా పోలింగ్ కేంద్రం తెలుసుకొనుటకు గూగుల్ మ్యాప్ లో చూసుకోవచ్చునన్నారు. ఎపిక్ కార్డు ఉంటే సరి పోదని ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకోనే అవకాశం ఉందన్నారు అందుకు ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో సరి చూసుకోవాలన్నారు.అందుకుక్ ఓటరు హెల్ప్ లైన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోసి సరుచూసు కావాలన్నారు.సీ విజిల్ యాప్,జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లయితే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ?విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇప్పటి వరకు సీ -విజిల్ యాప్ ద్వారా 430 కేసులు నమోదు కాగా వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఇరవై నాలుగు గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా టోల్ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ హెల్ప్లైన్ ఆప్, ఇఅఎ వెబ్సైట్, టోల్ ఫ్రీ నంబర్ 1950, ఇ-గఎఉఎఒ యాప్, సాక్ష్యం యాప్ ల యొక్క ఉపయోగాలను వివరించారు. పోలింగ్ రోజున వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. పంపిణీ చేసిన ఓటరు స్లిప్ లు, ఓటర్ గైడ్ బుక్లెట్ల ఉపయోగాలగల గురించి వివరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడం కోసం పోలింగ్ కు పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాల పేరు ఉందో లేదో సరి చూసు కావాలని అన్నారు. ఓటర్ హెల్ప్లైన్ ఎంపిపి, ఈసీఐ వెబ్సైట్, హ్టిటట్ఛిజీ.జౌి.జీ టోల్ ఫ్రీ నంబర్ 1950ని ఉపయోగించి మీ పోలింగ్ స్టేషన్ పరిశీలించు కోవాలని తెలిపారు.

## జిల్లాలో ఎన్నికల సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**పర్యవేక్షించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వాగార్గ్, అమన్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందిని సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు మంగళవరం జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరములో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వాగార్గ్, అమన్ మిట్టల్ , జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని మేడ్చల్,కు 584, మల్కాజిగిరి, 429, కుత్బుల్లాపూర్, 590, కూకట్పల్లి,418 ఉప్పల్ 418, బృందాల ఏర్పాటు శాసనసభ నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 2439 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 12510, మందిని మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. అందులో 2880 మంది పీవోలు, 2860 మంది ఏపీవో లు, 6570



మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. ప్రతి టీమ్లో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. రిజర్వ్ టీమ్‌లకు శిక్షణ ఇచ్చి, హోమ్ ఓటింగ్ కు ఉపయోగించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాకు సంబంధించి మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టి... అవసరమైన 200 మంది మైక్రో అబ్జర్వర్ల ఎంపిక పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ష్... అంతా గప్‌చుప్

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలోని నియోజకవర్గాల్లో పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు.

**★సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్...**

జిల్లాలోని తాండూరు,పరిగి,కొడంగల్,వికారాబాద్ నియోజకవర్గాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్ చే శారు.నవంబర్ 30 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా డిసెంబర్-03 న కౌంటింగ్ జరగనుంది. పోలింగ్‌కు ఇక రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రలోభాల పంపిణీపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. ఓ వైపు పోల్ మెనేజ్‌మెంట్‌కు ఏర్పాట్లు చేసుకుంటూ.. మరోవైపు ఓటర్లకు పెద్ద ఎత్తున డబ్బులు, మద్యం పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నాయనే టాక్ గట్టిగానే నడుస్తోంది. అయితే. డబ్బులు, మద్యం పంపిణీని ఎన్నికల యంత్రాంగం ఏ మేరకు నియంత్రిస్తుందో చూడాలి మరి.

# ప్రజల నమ్మకంపై బీజేపీ గెలుపు

**-బీఆర్ఎస్ నమ్మకం కేసీఆర్ ఇచ్చే డబ్బులు,విస్కీపై -చేవెళ్లకు వచ్చిన సీఎం కేసీఆర్ ఏం హామీఇచ్చావు**

**-గత ఎన్నికల్లో ఇచ్చిన అబద్దాలే మళ్లీ రిపీట్ -మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28) ః బీజేపీ గెలుపు ప్రజల నమ్మకంపై ఉందని, బీఆర్ఎస్ నమ్మకం కేసీఆర్ ఇచ్చే డబ్బు కట్టాలు, విస్కీ బాటిళ్లపై ఉందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ పాలనను ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని సూచించారు. ఓడిపోతున్నామని తెలిసి పార్టీ నేతలకు భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. చేవెళ్లకు వచ్చిన సీఎం కేసీఆర్ చేవెళ్ల ప్రజలకు ఏం హామీ ఇస్తారో అని ప్రజలు ఆశాతో చూశారని, సీఎం కేసీఆర్ చేవెళ్లకు ఎందుకు వచ్చిండో.... ఆయనకు ఏ క్లారిటీ లేదన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవడానికే వచ్చినట్లు ఉందన్నారు. 111జీవో తీసివేసి జీవో 69 తీసుకువచ్చామని, నెలరోజుల్లో 111జీవోను పూర్తిస్థాయిలో మాస్టర్‌ప్లాన్ చేస్తామంటూ గొప్పలు చెప్పుతున్నారని మండిపడ్డారు. 2014,2018 ఎన్నికల్లో ఎలాంటి అబద్ధాలు చెప్పారో మళ్లి వాటినే రిపిట్ చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ -బీజాపూర్ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పుతుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సిరిసిల్లా, కరీంనగర్, గజ్వేల్ తదితర జాతీయ రహదారులు బాగు చేసుకుని చేవెళ్ల జాతీయ రహదారిని మాత్రం చేయలేరని మండిపడ్డారు. ఉత్తర తెలంగాణకు మాత్రమే కేసీఆర్ సీఎం అనుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీపై ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయలేదని ప్రజల్లోకి అసత్య ప్రచారాలను తీసుకెళ్లారన్నారు. అ బూరదను కడుకుని ఇప్పుడిప్పుడే 3వ స్థానం నుంచి మొదటి స్థానంకు వచ్చామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న 7అసెంబ్లీ స్థానాలకు 4 స్థానాలను బీజేపీ గెలవబోతుందన్నారు. బీజేపీ గ్రామస్థాయికి వెళ్లిందని, బూత్‌స్థాయిలో బీజేపీని తీసుకెళ్లాడం జరిగిందన్నారు. కాంగ్రెస్ 6గ్యారంటిలపై, ఎన్నికల మేనిఫెస్టో అంటేనే అబద్దాం అని అర్థమవుతుందన్నారు. గ్యారంటి కార్డులు ఇంటింటికి ఇస్తున్నారని, స్టాప్ ఫేపర్, రెవెన్యూ స్టాప్ పేఫర్‌పై సంతాకం పెట్టి ఇవ్వాలన్నారు. చేవెళ్లలో బీజేపీ గెలవబోతుందన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, పార్టీ నాయకులు శర్వలింగం, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ఆశోక్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ తదితరులు ఉన్నారు.

# చింతుల్లలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకనీ ఈశ్వర్**



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 28): మండల పరిధిలో చింతుల్ల గ్రామం నుండి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు పార్టీ సీనియర్ నాయకులు అంకనీ ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం యాచారంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో సిపిఎం నుండి అంకని సురేష్ కాంగ్రెస్ నుండి లక్ష్మి నరసింహ చేరారు. గులాబీ శాల్వా కప్పి ఆహ్వానించారు. మంచి రెడ్డి గెలువు కోసం గులాబీ పార్టీలో చేరామని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎదుటి సత్యపాల్ అంకణి రమేష్ .ఎంపీ నరసింహ .అందే అమరేందర్. అందే ఆనంద్ .అంతారం రాజిరెడ్డి .గంధం శ్రీనివాస్ .ఎంపీ జంగయ్య .ఎదుటి రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులారా మాయమాటలకు మోసపోకండీ

**-బీఆర్ఎస్ యువనాయకలు రాచమల్ల సురేష్**



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28) : ఎన్నికల వేళ ప్రజలను ఎందరో మాయమాటలు చెప్పి మభ్యపెట్లాలని ఎన్నొ ప్రయత్నాలు చేస్తుంటారు, వాటికి ప్రజలు లొంగకుండ తమ ఓటు హక్కును నిజాయతీగా మోసపోకుండా వినియోగించుకోవాలని... బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణకు ముందు తర్వాత అన్న బేరీజు వేసుకుని జరుగిన అభివృద్ధినీ, సంక్షేమాలను, ఎమ్మేలే పనితీరునీ, బేరీజు వేసుకుని మీకు ఈ ప్రభూత్వంలో ఎంతవరకు న్యాయం జరింది ఎంత వరకు పేదలకు లబ్ది జరుగుతోందన్నా తారతమ్యాలను కొలమానంగా తీసుకుని మీ అమూళ్యమైన ఓటుని వినియోగించుకోవాలన్నారు. అంతిమంగా రాజేంద్రనగర్ ప్రజలకు విన్నవించుకు కోవడమేంటంటే సౌముయడు, పేదలపెన్నిద్ధి, మచ్చలేని నాయకులు నిత్యం పేదల సంక్షేమం కోసం పాటుపడే సమర్ధవంతమైన నాయకలు రాజేంద్రనగర్ ఎమ్మేల్యే ప్రకాశ్‌గౌడ్‌ని గెలిపించుకుంటే సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుంది లేదంటే మాయగాళ్ల మాటలు నమ్మి నిండూనా మునగక తప్పదు సుమా...అని ఓటర్లకు వినతి చేశారు. అంతిమంగా రాజేంద్రనగర్ నియోజక వర్గం ప్రజలార ఈ దఫా ప్రకాశ్ గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుని మంత్రిగా నియోజక వర్గంలో చూడాలని తెలియచేశారు.

# నేతల వలలో పడబోతున్న ఓటర్లు..

**-మూగబోయిన మైకులు.. -ధన,వస్తు ప్రవాహానికి తెరలేపిన అభ్యర్థులు**

**-ఓటర్లను తమవైపుతిప్పుకునేందుకు ప్రయత్నాలు -మహిళా, కుల సంఘాల వారీగా నజరానాలు**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 28):అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియడంతో పచ్చ నోట్ల పర్వానికి తెరలేచింది.గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న అభ్యర్థులు తమ తమ అనుచర గణంతో చీకటిమాటు వ్యవహారానికి తెరలేపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉంది.ఇక్కడ గెలుపోటములపై డబ్బులు ప్రభావం చూపించే పరిస్థితులు నెలకొన్నాయి.ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ఓటుకు భారీ ఎత్తున నజరానాలు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది..పోటాపోటీగా సాగిన ప్రచారం..పక్షం రోజుల నుంచి జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచార పర్వానికి మంగళవారం సాయంత్రం 5 గంటలతో తెరపడింది.ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వెలువడగా, నవంబర్ 10 వరకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 26 మంది బరిలో మిగిలారు. అభ్యర్థులతోపాటు వారికి మద్దతుగా వచ్చిన పార్టీల నాయకుల ప్రచారంతో హోరెత్తిపోయింది.ఈ నెల 30 న పోలింగ్ ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటల ముదే ప్రచారాన్ని నిలిపివేశారు. చివరి రోజు అన్ని పార్టీల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీలైన టీఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ ,బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్, ఎంఐఎం పార్టీ అభ్యర్థి మందగిరి స్వామి యాదవ్ నువ్వా నేనా అనేరీతిలో ప్రచారం నిర్వహించారు. ★ మూగబోయిన మైకులురాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మంది మార్బలంతో వాడవాడలా ప్రచారంతో హోరెత్తించారు. టాటాఏసీలు,డీసీఎం వ్యాన్‌లు, బులెరో వాహనాపై మైకులు, డీజే బాక్సులు ఏర్పాటు చేసి పాటలు, నినాదాలు చేశారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ప్రతి వీధిలో ఏదో ఒక పార్టీకి చెందిన మైకుల మోత మోగించారు.అభ్యర్థుల ప్రచారంతో దద్దరిల్లిన రాజేంద్రనగర్ ఒక్కసారిగా మూగబోయింది. ప్రచార వాహనాలు పార్టీల కార్యాలయాలకు చేరుకున్నాయి. ఓటింగ్‌కు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో స్థానికేతరులు నియోజకవర్గాన్ని వదిలిపెట్టారు. ఆ నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే ఉండడానికి వీలు ఉంది. దీనితో ఇన్ని రోజులు అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసిన నాయకులు తిరుగు ప్రయాణం అయ్యారు. ప్రచారం ఆగిపోవడం.. స్థానికేతరులు వెళ్లిపోవడంతో రాజేంద్రనగర్ అంతా గప్‌చూప్‌గా మారింది. ★ ప్రశాంత వాతావరణంలో..అన్ని పార్టీల నాయకులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరఫున ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు ముఖ్యనేతలు హాజరయ్యారు. రోడ్ షోలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలన్నీవిజయవంతంగా ముగియడానికి పోలీసులు తమదైన శైలిలో విధులు నిర్వర్తించి విజయం సాధించారు. ★ ప్రలోభాల పర్వం..పోలింగ్‌కు రెండు రోజే సమయం మిగిలి ఉండడంతో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మందు, నజరానాలు, డబ్బు పంపకాలను ప్రారంభించినట్లు సమాచారం. కుల, మహిళా సంఘాలు, ఇతరత్రా వర్గాల ఓట్ల శాతా న్ని బట్టి పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిసింది. స్వయం సహాయక సంఘాల సభ్యుల వారీగా జాబితా తయారు చేసుకుని పంపకాలు చేపట్టినట్లు సమాచారం. సంఘం సభ్యురాలి కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో వివరాలు తీసుకుని ఒక్కో ఓటుకు రూ.500నుంచి రూ.2000 వరకు పంచుతున్నట్లు తెలుస్తోంది.వీటితోపాటు గెలిస్తే కమ్యూనిటీ భవనం నిర్మించడం ఇతరత్రా హామీలు గుప్పిస్తూ...ఇతర వర్గాలకు ప్రస్తుతం నగదుతో విందులు ఏర్పాటు చేసుకునేందుకు ఆఫర్‌లు ఇస్తున్నట్లు సమాచారం..

# ప్రపంచ సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవాసంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ప్రతి నెలా సాహితీ ప్రభంజనంలో భాగంగా డిసెంబర్ నెలలో 16,17 తారీఖులలో తాడేపల్లిగూడెంలో 30 గంటల 30నిముషాల 30 సెకన్ల పాటు నిరంతరాయంగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లిరమావతి ఆధ్వర్యంలో జరుగబోయే ప్రపంచ తెలుగు సాహిత్య-కళా ఉత్సవాలు యొక్క బ్రోచర్ ని తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి ,ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ గారు అంతర్వేదిలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయ సన్నిధిలో కార్తీక పౌర్ణమి రోజున కుటుంబ సమేతంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఆయనకు 9 సంవత్సరాల క్రితం తన సాహితీ ప్రస్థానం ఈ అంతర్వేదిలోనే ప్రారంభం అయ్యిందని ,ఇక్కడే ఆయనకు పలుమార్లు ఎన్నో సత్కారాలను అందుకున్నారని .వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో కూడా ఆయన పేరు న తొలినమోదు కూడా ఇక్కడే జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు .అలానే కత్తిమండప్రతాప్ గారితో శ్రీ శ్రీ కళావేదిక సంస్థలో అయన ప్రయాణాన్ని కొనసాగిస్తూ నేడు శ్రీ శ్రీ కళావేదిక కార్యక్రమానికి సంబందించిన బ్రోచర్ ను అంతర్వేదిలో స్వామి వారి సన్నిధిలో ఆవిష్కరణ చేయటం తాను ఎంతో అదృష్టంగా భావిస్తూ ,తెలుగు భాషాభిమానులందరూ ఈ కార్యక్రామనికి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు .

# ప్రచారం ముగిసింది... పంపకం మిగిలింది...!

● ప్రలోభాల పర్వం ఆరంభం ● బయటకు రానున్న నోట్ల కట్టలు ● గెలుపు కోసం అభ్యర్థుల తిప్పలు

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి అన్ని పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారాలు, బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించాయి. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు తమ అభ్యర్థుల ప్రచారానికి వచ్చి వెళ్లారు. తమ అభ్యర్థుల గెలుపు కోసం ఎవరి పంథాలో వారు వినూత్న శైలిలో నెల రోజుల పాటు ప్రజల చెవులకు చిల్లులు పడేలా ప్రచారం హోరెత్తించారు. ఇక మంగళవారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడింది. ఎన్నికలకు 72 గంటల ముందు ప్రచారాలకు స్వస్తి పలకారు. ఇక మిగిలిన సమయం ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం తాయిళాలతో ప్రలోభాల పర్వం ఆరంభమయ్యింది.




మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః మేడ్చల్ నియోజకవర్గంలో అధికార, విపక్ష, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఆయా నియోజకవర్గాల్లో క్యాడర్ ను ఏర్పాటు చేసుకుని అభ్యర్థులు నిరూపించుకున్నారు. ప్రతి రోజు, బలాబలాలు ఉదయం, సాయంత్రం ప్రచారాలకు భారీగా జన సమీకరణ చేసిహంగూ, ఆర్భాటాలు నిర్వహించారు. అభ్యర్థులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ తమ గెలుపు కోసం పావులు కదుపుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నామినేషన్ దాఖలు, ఉపసంహరణలు, అనంతరం బరిలో కొనసాగే అభ్యర్థుల జాబితాతో ఆయా నియోజకవర్గాల్లో అంతా హడావుడి కొనసాగింది. స్టార్ క్యాంపెయినర్లు, జాతీయ, రాష్ట్ర నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం మేడ్చల్ నియోజకవర్గంలో ప్రచారం భారీగా నిర్వహించారు. తమ అభ్యర్థి బలాబలాలు, ప్రత్యర్థుల బలహీనతలు ప్రజల ముందు వెల్లబుచ్చారు. దాదాపు నెల రోజుల పాటు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రచార రథాలు ఆయా ప్రాంతాల్లో మైక్లతో హోరెత్తించాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం నేటి సాయంత్రం 5 గంటలకు తెర పడనుండటంతో ఇక మైక్లు మూగనోము పట్టాయి. ప్రచార సమయం ముగియడంతో ఓటరు ప్రలోభాల పర్వం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయా పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం ఓటరుకు తాయిలాలు చూపిస్తున్నాయి. కొందరు నగదు, మరికొందరు నగదు, మద్యం, మరికొందరు బంగారం వంటి తాయిలాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ముందుకు వెళ్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

ఓ అభ్యర్థి మొదట విడతలో కొంత నగదు పంచితే ప్రత్యర్థి అంతకంటే కొంత నగదు ఎక్కువ ఇచ్చి ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా చూస్తున్నట్లు కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు గుసగుసలాడుతున్నారు.

ఓ పార్టీ అభ్యర్థి కుల సంఘాల నేతలతో గంపగుత్తగా ఓట్లను తమకే వేయించుకునేలా ప్రమాణాలు సైతం చేయించుకుంటుండగా మరికొందరు కుటుంబాలు కుటుంబాలుగా తమ ఓట్లన్ని మీకే వేస్తామని భారీ మొత్తంలో నగదు ఆఫర్ చేయడంతో ఇప్పటికే అప్పుజెప్పినట్లు చర్చించుకుం టున్నారు. ఇక కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల ఫోన్ పే, గూగుల్ పే నెంబర్లు ఆయా పార్టీల అభ్యర్థులు సేకరించుకు వెళ్లినట్లు సమాచారం. ఇక కొన్ని ప్రాంతాల్లో ఓటుకు నోటు ఇచ్చేందుకు నగదు రహస్య ప్రాంతాల్లో నిల్వలు చేయగా, కొన్ని ప్రాంతాల్లో పోలీసులు సోదాలు చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో అభ్యర్థుల అనుచరులు, వారి సంస్థల్లో పని చేసే సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వారితో ఓటుకు నోటు పంచుతున్నారని ఓటర్లు చర్చించుకోవడం కొసమెరుపు.

# నేడు,రేపు విద్యా సంస్థలకు సెలవు

★ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (నవంబర్28)ః శాసనసభ సాధారణ ఎన్నికలలో భాగంగా పోలింగ్ రోజు, పోలింగ్కు ముందు రోజైనా నవంబరు, 29, 30న ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలకు రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో సెలవు దినాలుగా ప్రకటించిన నాలుగు నియోజకవర్గాలలో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సెలవు

● కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
● జిల్లా కార్మిక శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (నవంబర్28)ః శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఈనెల 30వ తేదీ గురువారం సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కార్మిక శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు కార్మికు లందరికీ వేతనంతో కూడిన సెలవు ఉంటుం దని, సెలవు దినాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సంస్థలు, కర్మాగారాలు, దుకాణాలు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, సిబ్బంది అందరికీ సెలవు వర్తిస్తుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రచారానికి తెర, అమల్లోకి ఆంక్షలు

● తాండూర్ మండలంలో ముగిసిన ఎన్నికల ప్రచారపర్వం
● తాండూర్ మండలంలో అమల్లోకి 144 సెక్షన్



తాండూర్ రూరల్,మేజర్న్యూస్ (నవంబర్28)ఃతాండూర్ మండలంలో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార పర్వం ముగిసింది. ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి హోరెత్తిన ప్రచారం.. నిన్న 5 గంటలతో ముగిసింది. నవంబర్ 30న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో.. అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్పైనే ఉంది. ముక్కోణపు పోటీ నడుస్తున్న నేపథ్యంలో.. ప్రజలు ఏ పార్టీవైపు మొగ్గు చూపుతారన్నది ఇప్పుడు ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

★ ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

★ అయిదుగురు మించి ఎక్కడైనా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు.

★ ఎన్నికలు ముగిసే వరకు వైన్ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్ అమ్మకాలు నిషిద్ధం.

★3 రోజుల పాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు ఉంటాయి.

★ పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి కాబట్టి పోలీసులు డేగ కన్ను వేస్తారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

● ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
● తహసీల్దార్ పురుషోత్తం



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విధిగా ప్రశాంతమైన వాతవరణంలో వినియోగించు కోవాలని తహసీల్దార్ పురుషోత్తం అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు నేపథ్యంలో దోమ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసి బూత్ సెంటర్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దోమ మండల వ్యాప్తంగా మొత్తం 45 బూత్ ఉండగా, అందులో 41,901 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పురుషులు 21,182 ఉండగా, లు 20,719 మంది ఉన్నారని చెప్పారు. ప్రతి బూత్లో ఓటర్లకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఓటరు విధిగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు శ్రద్ధ చూపాలన్నారు. బుధవారం మధ్యాహ్నం వరకు ప్రతి బూత్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, పోలీసులు చేరుకుం టారని, ఎన్నికల సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తూ ఏర్పా టు చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధన లు పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్ఐ సూదర్శన్, పోలింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల దృశ్య పటిష్టమైన బందోబస్తు

● జిల్లాలో సమస్యాత్మకంగా ఉన్న 71 పోలింగ్లొకేషన్లలో సిఎపిఎఫ్ అధికారులతో బందోబస్తు ఏర్పాటు
● శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
● జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (నవంబర్28)ఃఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలో పటిష్టమైన బందోబస్త్ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.జిల్లాలో ఎక్కడ కుడా శాంతిభద్రతలకు విఘతాం కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బ్యాండోవర్లు,ఎస్బిడబ్ల్యూఎస్ పైన దృష్టి లిక్కర్, క్యాష్లు, సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 555 పోలింగ్ లొకేషన్లలో 2254 పోలీస్ సిబ్బందితో బందోబస్త్ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలో సమస్యాత్మకంగా ఉన్న 71 పోలింగ్ లొకేషన్లలో సిఎపిఎఫ్ అధికారులతో బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సున్నితమైన, ముఖ్యమైన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఇప్పటికే సీసీటీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్నటువంటి కామాండ్ – కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పోలింగ్ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. కావున ఎవరైనా శాంతిభద్రతలకు విఘతం కలిగించే విదంగా ప్రవర్తించిన కఠినమైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలుపై విషయాలపైన దృష్టి పెట్టి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు సహకరించాలని, ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులు తెలియజేయాలని ఆయన తెలిపారు.

# దోమ మండల కేంద్రంలో రక్షకభటులు కవాతు



దోమ,మేజర్న్యూస్ (నవంబర్ 28)ః దోమ మండల కేంద్రంలో మంగళవారం రక్షక బటులు కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి దోమ ప్రధాన వీదుల గుండా చివరి వరకు పోలీసులు కవాతు నిర్వహించి,అనంతరం దోమ ఏస్సై అల్దాస్ రవి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా తగిన చర్యలు చేపట్టామని తెలుపుతూ, అదేవిధంగా నవంబర్ ముప్పై న జరిగే పరిగి శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచిస్తూ, ఎన్నికల నిభందనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

# గరుడ వాహనంపై ఊరేగిన అనంతపద్మనాభ స్వామి



వికారాబాద్, మేజర్న్యూస్ (నవంబర్28)ఃశ్రీ అనంత పద్మనాభ స్వామి వారి కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారి గరుడ వాహన సేవ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖా రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం.రామకృష్ణ రావు గారు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పల్లకి సేవల్లో పాల్గొన్నారు. అలాగే జాతర ఏర్పాట్లను కూడా పర్యవేక్షించారని ఆలయ ధర్మకర్త ఎన్.పద్మనాభం,ఆలయ ఈవో నరేందర్ తెలిపారు.

# ఆలోచించి ఓటు వేయండి

- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆగం కాకండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి వెల్లడి



ప్రచారంలో మాట్లాడుతున్న రోహిత్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్28)ః కారు గుర్తుకు ఓటు వేసీ కుట్రదారుల నుండి తాండూరును కాపాడండని ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన పెద్దేముల్ మండల కేంద్రములో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆగం కాకండి ఆలోచించి ఓటు వేయండని ప్రజలను కోరారు.మీ సమస్యలను నేను పరిష్కరిస్త , బయటోడు ఎందుకు,ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు నేను ఇచ్చిన సాన్నిహిత్యం ఏ ఎమ్మెల్యే ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే 10 ఎండ్లు వెనకకు పోతాం, గోస పడుతామని ఆయన అన్నారు.24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు భీమా, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాధి ముబారఖ్ లాంటి అన్ని పథకాలకు ఆటం కం ఏర్పడుతుందని తెలిపారు.కేసిఆర్ అభివృద్ధి కళ్ళ ముందు ఉందని, ఎన్న డూ లేనివిధంగా ప్రతి గ్రామానికి 50 లక్షల నిధులు ఇచ్చామని ఆయన తెలిపారు.అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు.రూ.1680 కోట్లతో అభివృద్ధి పనులు జరుగతున్నాయని పేర్కొన్నారు.మన వేలితో మన కంటిని పొడుసుకోవద్దని, మన సంసారం మనం చక్కదుద్దు కుందామన్నారు.మన బాధ బయటోనికి ఏమి అర్థం కాదని మనమే పరిష్కరించుకుందామని తెలిపారు.ఈ నెల 30వ తేదిన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను మళ్లీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి వై నర్సింహులు, నరేష్ రెడ్డి, షిబ్లి,మాజీ సర్పంచ్ కిషన్ రావు, పెద్యేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డి వై ప్రసాద్,ఆజం ఖాన్,గ్రామస్థులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు
- మంచి మనసున్న ప్రసాధన్ననను ఈ సారి గెలిపిద్దాం
- టిపిసిసి నియోజకవర్గ ఎలక్షన్ కో ఆర్డినేటర్ చామల రాఘుపతి రెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్28)ః ఈ నెల 30వ తేది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి నియోజకవర్గ ఎలక్షన్ కో ఆర్డినేటర్ చామల రాఘుపతి రెడ్డి తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం ఆయన వికారాబాద్ పట్టణంలోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......

కాంగ్రెస్ పార్టీ హాయంలో, ప్రసాద్ కుమార్ మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు.ఈ ఎన్నికల్లో ప్రసాద్ కుమార్ గెలిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన వెల్లడించారు.మంచి మనసున్న ప్రసాదన్నను ఈ ఎన్నికల్లో తప్పనిసరిగా గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రసాద్ కుమార్ గత రెండూ సార్లు జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందిన కుంగిపోకుండా ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చారని తెలిపారు.కావున అలాంటి మంచి వ్యక్తి ప్రసాద్‌కుమార్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కూడా యాధవిధిగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.మహలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.2500,రూ.500లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందజేస్తామన్నారు.రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా రైతులు,కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.అదే విధంగా వరి పంటకు అదనంగా రూ.500 బొనస్ ఇస్తామన్నారు.గృహజ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు అందజేయనున్నట్లు తెలిపారు.ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.చే యుత ద్వారా వృద్దులకు రూ.4వేల నెలవారి పింఛన్,రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా రైతులకు ఏక కాలంలో రుణామాఫీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కావున ప్రతి ఓటరు ఆలోచించి చేతి గుర్తుకు ఓటు వేసి ప్రసాద్ కుమార్ ను గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌ను గెలిపించాలి

- ఆ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణీ డా.సభితా ఆనంద్
- వికారాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సబితా ఆనంద్



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్28)ః అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని ఆ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణీ డా.సభితా ఆనంద్ కోరారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి, పీలారం గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ..... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. రైతు బంధు ఎకరాకు రూ. 10 వేలు ఇచ్చేది, రాబోయే రోజుల్లో ఎకరానికి రూ.16వేలు చేయబోతున్నట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం వారు వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. స్థానికుడైన ఆనంద్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే



మరింత అభివృద్ధి చేస్తారని ఆమె తెలిపారు. ఎమ్మెల్యేగా ఆనంద్ డిగ్రీ కళాశాల, మెడికల్ కళాశాల, బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ వికారాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికి ఒకే విడతలో దళితబంధు పథకం అమలు చేస్తానని చెప్పినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ నెల 30 వ తేదీన జరిగిన ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్

- చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు
- మాజీ మంత్రి,కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్





ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 28 ):కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన వెంటనే ఆరుగ్యారెంటీల పథకాల పై తొలి సంతకం చేస్తాడని ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని అల్లిపూర్, నాగారం, డీకే తండా,అల్లాపూర్, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేస్తాడని అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్ ను గద్దె దించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో తనను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి,నాగారం సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, బాబా ఖాన్,బుజ్జయ్య గౌడ్,మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించాలి

- బుయ్యాని మనోహర్ రెడ్డికి ఓటు వేసి గెలిపిద్దాం
- 6 గ్యారంటీ పథకాలను అందిస్తాం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జె.నాగప్ప, రామచంద్రారెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు.

తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్28)ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే, సోనియా గాంధీ కారణమని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ తెచ్చింది కాంగ్రెస్ ఓటు అడుగుతుంది కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ఇస్తే బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని చెప్పి, దళితున్ని సీఎం చెస్తానని చెప్పి, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ఈ దగా కోరు బీఆర్ఎస్ పార్టీని బొంద పెడదాం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో అమలు చేసి నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపిన సోనియాగాంధీ ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ, బడుగుబలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక అవకాశం కల్పించాలని, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ తాండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుయ్యాని మనోహర్ రెడ్డికి కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీసుకునే అవకాశం మనకు మరోసారి కలిగిందని ఆ రుణం తీర్చుకుందాం అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ మెంబర్లు, సీనియర్ నాయకులు పటేల్ రామచంద్రారెడ్డి,మల్ రెడ్డి,కొంపల్లి శ్రీనివాస్,మల్లేశం,రాస్నం వెంకట్ రెడ్డి ,జన్నే రాములు,కొంపల్లి వెంకట్ ప్రసాద్, ప్రవీణ్ శ్రీనివాస్, మల్లేశం, వినయ్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిగిలో ఎగసిన మారుతి "కిరణం"

- ప్రచారంతో ప్రజల్లోకి దూసుకెళ్లిన మారుతి కిరణ్
- మారుతి కిరణ్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు


బీజేపీ అభ్యర్థి
మారుతి కిరణ్ బునేటి

పరిగి,మేజర్‌న్యూస్(నవంబర్28)ః ప్రత్యేక శైలి..ప్రచారంలో పదును..ప్రజలంటే ప్రేమ ఉండి..చిత్తశుద్ధితో రాజకీయాల్లోకి వస్తే అనతికాలంలోనే ప్రజల ఆదరణ చూరగొనవచ్చని నిరూపిస్తున్నారు వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బూనేటి మారుతి కిరణ్. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన మారుతి కిరణ్. నెల రోజుల క్రితం వరకూ పరిగి ప్రజలకు అంతగా తెలియదు. కానీ అధిష్టానం పరిగి నియోజకవర్గం నుంచి పోటీకి అవకాశం ఇచ్చిన వెంటనే కదన రంగంలోకి రెట్టించిన ఉత్సాహంతో దూకిన మారుతి కిరణ్ తనదైన శైలిలో రాణిస్తున్నారు. పరిగిలో బీజేపీ ఎక్కడిది? అని ప్రశ్నించిన నోళ్లనే ఆయన మూయించారు. పార్టీకి ఒక ఊపు తెచ్చి పరిశీలకులనే ఆశ్చర్యానికి గురిచేశారు. కేవలం నెలరోజుల కాలంలో పరిగిలో ప్రతి ఇంటికీ ఆత్మీయుడు అయిపోయాడు. కిరణ్ నిర్వహిస్తున్న సభలకు, రోడ్ షోలకు వేలాది అభిమానులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. పరిగి, వికారాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీ శ్రేణులు సైతం మారుతి కిరణ్ ఎన్నికల వ్యవహార శైలిని కొనియాడుతున్నారు.

★అనతి కాలంలోనే ఎదిగిన మారుతి కిరణ్....

బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ బునేటి అనతికాలంలోనే ఎదిగారు.అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్రలో మారుతి కిరణ్ ఆరు విడతల్లో విస్తృతంగా పాల్గొన్నారు.ఆ సమయంలోనే రాజకీయాలను అవపోసన పట్టారు. ప్రజల బలం అభిమానం ఎలా పొందాలో గమనించాడు.


కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని
వికలాంగున్ని కోరుతున్న బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్.

యువకుడైనందున చురుకుగా వ్యవహరించి పార్టీ అగ్రనేతల ఆదరణ పొందాడు. పరిగి సీటు దక్కించుకొని ఇక గెలుపు కోసం ప్రజల బాట పట్టాడు.

★ప్రచారంలో ప్రత్యేకం..

యువకుడైన మారుతి కిరణ్ ప్రచారంలో తనదైన శైలిని అనుసరిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్‌గా మారారు. ముఖ్యంగా యువతను ఆకర్షించేలా తన ప్రచార పంథాను కొనసాగిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటైన పోటీ ఇస్తూ పరిగిలో సంచలనంగా మారారు. తన ఎన్నికల వ్యూహాలను తానే రూపొందించుకుంటున్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ...బీజేపీకి అధికారం వస్తే జరిగే మంచిని వివరిస్తున్నారు. బీజేపీకి అవకాశం ఇస్తే పరిగి రూపురేఖలు మారుస్తానని హామీ ఇస్తున్నారు. గ్రామ గ్రామం..వీధి వీధి తిరుగుతూ నియోజకర్గాన్ని అవలీలగా చుట్టేస్తున్నారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే మొత్తం ప్రజలు, ఇతర పార్టీల నేతలను సైతం ఆకర్షించాడంటే మారుతి కిరణ్ ఎంతగా ఎదిగాడో అర్థమవుతోంది. అప్పటి వరకు స్తబ్దంగా ఉన్న బీజేపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మారుతికిరణ్ రంగప్రవేశం తర్వాత ఒక్కసారిగా ఉత్తేజితులయ్యారు. ఆయననే అనుసరిస్తూ పరిగిలో విజయబావుటా ఎగురవేయడానికి వెన్నంటి నడుస్తున్నారు. మొత్తం మీద పరిగి నియోజకవర్గంతోపాటు వికారాబాద్ జిల్లాలోనే మారుతికిరణ్ హాట్‌టాపిక్‌గా మారారు.

# కాంగ్రెస్ నాయకులపై దాడిని ఖండిస్తున్నాం

★ కాంగ్రెస్ నాయకులు జాఫర్, గంగులు



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః ఎంపి రంజిత్‌రెడ్డి డబ్బులతో రాజకీయం చేస్తున్నాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాఫర్, గంగులు అన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని ప్రసాద్‌కుమార్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇన్నాళ్లు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దోచ్చుకున్న సంపదను మళ్లీ ప్రజలకు పంచుతున్నారని అన్నారు. దీనిని ప్రజలు గమనించాలన్నారు. డబ్బులతో కొనుకొన్ని అధికారం దక్కించుకుంటున్న ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయరని అన్నారు. ఎంపి రంజిత్ రెడ్డి వ్యాపార వేత్త అని ఆయన రాజకీయల్లోకి వచ్చి వికారాబాద్‌లో కోట్ల రూపాయలు చల్లుతున్నాడని అన్నారు. ఓట్లను గంపగుత్తగా కొనుకున్నే సంస్కృతి ఎంపి రంజిత్ రెడ్డి తీసుకొచ్చారని అన్నారు. అదేవిధంగా మొన్న జరిగిన కాంగ్రెస్ బీఆర్‌ఎస్ నాయకుల మద్య జరిగిన ఘర్షనలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టించారని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో డబ్బుల సంచుతతో ఉన్న వాహనాలను అడ్డుకునేందుకు వెళ్లిన కాంగ్రెస్‌నాయకులపైకి బీఆర్‌ఎస్ నాయకులు దాడి చేశారని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# బీఆర్‌ఎస్ క్రమశిక్షణ కలిగిన పార్టీ

★ బీఆర్‌ఎస్ నాయకులు సురేష్, అశోక్, పెద్ది అంజి



వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః బీఆర్‌ఎస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని బీఆర్‌ఎస్ నాయకులు మంచన్‌పల్లి సురేష్, అశోక్, పెద్ది అంజి లు అన్నారు. మంగళవారం వికారాబాద్‌లోని క్లబ్‌లో విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోన్న బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో తమ కార్యకర్తలందరం సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ కార్యాలయానికి వచ్చి దౌర్జన్యంగా దాడి చేయడం జరిగిందన్నారు. తమ డబ్బులతో రాజకీయం చేసే పార్టీ కాదని, ఓటుకు నోటు కేసులు దొరికిన వారు ఎవరో అందరికి తెలుసన్నారు. కాంగ్రెస్ నాయకులు గుండాయిజాన్ని మానుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకోద్దని తెలిపారు.

# వక్ఫ్ భూమి సమస్య సృష్టి కర్తనే మల్లారెడ్డి

- ఓటమి భయంతో బిఆర్‌ఏస్ చిల్లర ఆరోపణలు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు




బోడుప్పల్ మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః బీఆర్‌ఎస్ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకు తగ్గుతుండడంతో తట్టుకోలేక అ పార్టీ నేతలు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు,కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి,కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్,కొత్త దుర్గమ్మలు మాట్లాడుతూ...బోడుప్పల్ కార్పొరేషన్ లో వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం కోసం జేఏసీ పేరుతో ఉద్యమాలు చేస్తే ఏ రోజు స్పందించని మల్లారెడ్డి నేడు ఎన్నికలు సమీపించడంతో వక్ఫ్ భూమికి పరిష్కారం రెండు రోజుల్లో అవుతుందని చెప్పి 7 వేలమంది కుటుంబాలను రొడ్డున పడేసిన ఘనత అ జేఏసి నాయకులది కాదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ అనని మాటలను అన్నాట్లుగా విడియోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేసి ప్రజల మద్య వైషమ్యాలు సృష్టించాలని చూస్తున్నారని మీరు చేసే చిల్లర చేష్టలను ప్రజలను గమనిస్తున్నారని అన్నారు.వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ బోడుప్పల్ లోని 7 వేల కుటుంబాలను అగం చేయవద్దని జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి ఆమరణ దీక్ష లు చేసినప్పుడు స్థానిక ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బోడుప్పల్ సమస్యపై స్థానిక ఎమ్మెల్యేగా మల్లారెడ్డి ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలోనే హడావుడిగా జేఏసీ నాయకులను ప్రగతి భవన్ కు తీసుకుని పోయి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పి పది రోజులు అయిన ఎందుకు రిజిస్ట్రేషన్లు కాలేదో సమాధానం చెప్పాలని కోరారు.కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం ఎడు వేల కుటుంబాలను బలి చేసి జేఏసీని ఎంతకు తాకట్టు పెట్టావో సమాధానం చెప్పగలవా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్,కళ్యాణ్ బొమ్మకు,నాయకులు గందే విశ్వం,జెన్నా రాజు,తూర్పాటి యాదయ్య,అసర్ల బీరప్ప,ఫకీర్ హరినాథ్ రెడ్డి,ఎలగొని బాలరాజు గౌడ్,పడతం లోకేష్,చెంచల నర్సింగ్,దిలిప్ రెడ్డి,తోటకూర రవీందర్ లు పాల్గొన్నారు.

# బీజేపీ బలపర్చిన జనసెన అభ్యర్థి శంకర్ గౌడ్‌ను గెలిపించండి

★ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ వెల్లడి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్28)ః తాండూరులో బీజేపీ బలపర్చిన జనసేన అభ్యర్థి శంకర్ గౌడ్ ను గెలిపించాలి అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ కోరారు. పెద్దేముల్ మండల కేంద్రములో మంగళవారం ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ....

కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని బిఆర్‌ఎస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకునీ తామే అన్నివిధాల రాష్ట్ర న్ని అభివృద్ధి చేస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటు న్నదని రమేష్ విమర్శించారు.పదేళ్ల పాలనలో కే సి ఆర్ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని,కుటుంబ పాలన తో రాష్ట్ర ప్రజల రక్తాన్ని తాగుతున్నారు అని,అందుకే ప్రజలు బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్దంగా ఉన్నారు అని తెలిపారు.కావున బీజేపీ బలపర్చిన శంకర్ గౌడ్ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సందీప్ కుమార్ యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మొరంగపల్లిలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

గల్లి గల్లినా కాంగ్రెస్ హవా





మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః తెలంగాణ శాసనసభ ఎన్నికలు చివరి రోజు కావడంతో కాంగ్రెస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది ప్రచారంలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌కు మద్దతుగామోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగ పల్లి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అధికారంలోకి రాగానే మన సమస్యలు లేకుండా పోతాయి అనే ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల అభిమానం చూస్తుంటే కాంగ్రెస్ తెలంగాణలో జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు దేవుని సాక్షిగా అమలు చేసి పేదరికం నుండి విముక్తి చేస్తామని చెప్పారు ప్రతి ఒక్కరు కేసీఆర్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తొ గెలిపించి ఆశీర్వదించాలని అన్నారు. కెసిఆర్ మాయమాటలు చిత్తు పథకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓగు మల్లయ్య, నాయకులు మానేయ్య యాదవ్, నరసింహారెడ్డి, భూపతి రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ఈ వెంకటయ్య, ప్రభు, కృష్ణారెడ్డి, ఎం నరసింహారెడ్డి, పులిగారి బాబు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

- పోలింగ్ బలగం అంతా సిద్ధం
- పోలింగ్ కేంద్రాలలో అన్ని పక్కగా ఏర్పాట్లు
- వృద్దులు,వికలాంగుల కోసం ప్రత్యేక వాహనాలు
- కొడంగల్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్



కొడంగల్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్28)ఃకొడంగల్ ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కొడంగల్ రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ తెలిపారు.కోడంగల్ అసెంబ్లీ నియోజకవర్గములో మొత్తం 275 పోలింగ్ కేంద్రములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ 275 పోలింగ్ కేంద్రాల యందు మొత్తం 2,36,625 మంది సాధారణ ఓటర్లు ఉన్నారని, ఇందులోపురుషులు 1,17,303,స్త్రీ 1,19,310 ఇతరులు 12 మంది ఉన్నారని తెలిపారు.అదే విధంగా మొత్తం 164 సర్వీసు ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు.కోడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నందు మొత్తం 13 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారని ఆయన పేర్కోన్నారు. వికలాంగులు మరియు వయోవృద్దులకు ఇంటి నుండి ఓటు వేయుటకు సదుపాయం కల్పించబడిదని అన్నారు.ఎన్నికలలో పాల్గొనే మొత్తం సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు వేయుటకు (4) కేంద్రంల వద్ద సదుపాయం కల్పించినట్లు తెలిపారు.కొడంగల్ నియోజకవర్గానికి మొత్తం 29 మంది సెక్టార్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు.1300 ప్రేసిడింగ్ అధికారి/అసిస్టెంట్ ప్రేసిడింగ్ అధికారి/అదనపు పోలింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు.పంపిణీ మరియు స్వీకరణ కేంద్రాలను కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఇందులో 200 మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ (6) టీంలు మరియు స్టాటిక్ సర్వేలేన్సు (4) టీంలు లను 24 గంటలు నియోజకవర్గం యందు ఏర్పాటు చేశామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మానిటరింగ్ చేయుటకు ప్రతి మండలంలో ఒక్కొక్క టీంను నియోజకవర్గం యందు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. చేయడమైనది.146 పోలింగ్ కేంద్రల్లో వెబ్ కాస్టింగ్ ,90 పోలింగ్ కేంద్రల్లో మైక్రో అబ్సర్వర్ ను,76 పోలింగ్ కేంద్రముల బయట వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలో ఎన్నికల సిబ్బందిని తరలించుటకు 36 బస్సులను మరియు ఇతర వాహనాల ద్వారా రవాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.వాహనాల అన్నిటికి జిపిఎస్ వ్యవస్థను ఏర్పాటు చే సినట్లు తెలిపారు. నియోయజక వర్గంలో 12 మోడల్ పోలింగ్ కేంద్రములను ఏర్పాటు చే శామని,5 మహిళా,5 మోడల్ ,1 యూత్, 1 వికలాంగులకు ఏర్పాటు చేశామన్నారు.నియోయజక వర్గంలో వికలాంగులైన ఓటర్ల రవాణ కొరకు వీల్ చైర్లను ఏర్పాటు చేశామన్నారు.నేడు ఉదయం 8 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి ఈవిఎం,మెటిరియల్ పంపిణీ చేస్తామన్నారు.ఈ నెల 30వ తేదిన ఉదయం 7.00 గంటల నుండి సాయత్రం 5.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రతి ఓటరు తమ ఓటరు ఐడెంటి కార్డు లేదా ఈసీఐ గుర్తించబడిన ఏదైనా ఐడి కార్డు తో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## మర్పల్లి లో 7.లక్షల 21 వేలు పట్టివేత

★ సి.ఐ ఆంజనేయులు, యస్.ఐ శ్రీధర్‌రెడ్డి వెల్లడి



మర్పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్28)ఃమర్పల్లి మండల పరిధిలోని కల్కోడ గ్రామంలో ఇద్దరు యువకుల వద్ద 7.లక్షల21 వేల రూపాయలు పట్టుబడ్డట్లు సి.ఐ ఆంజనేయులు,యస్.ఐ శ్రీధర్‌రెడ్డిలు తెలిపారు.వికారాబాద్‌కు చెందిన గౌడ్, హైదరాబాద్‌కు చెందిన రమేశ్ అనే ఇద్దరు యువకులు కల్కోడ నుండి బైకు పై వస్తుండగా అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు అనుమానంతో వారిని అడ్డగించి బ్యాగ్‌ను పరిశీలించగా 7లక్షల.21 వేల రూపాయలు పట్టుబడ్డ ట్లు సి.ఐ తెలిపారు.ఎన్నికల నియమ నిబందనలకు విరుద్దంగా అధికంగా డబ్బులు తరలించడం చట్టపరమైన నేరమని ఈ మెరకు ఇద్దరిపై కేసు నమోదు చేసిధర్యాప్తు చేస్తున్నట్లుసి.ఐ తెలిపారు.ఇందులో యస్‌టియప్ అధికారులు కిష్టయ్య గౌడ్, యాదగిరిలుఉన్నారు.డబ్బులను సీజ్‌చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

★ అడిషనల్ ఎస్పీ మురళీధర్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మురళీధర్.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్28)ఃఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అడిషనల్ ఎస్పీ మురళీధర్ తెలిపారు.పెద్దెముల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల బందోబస్తు లో భాగంగా పోలింగ్ ముందు రోజూ, పోలింగ్ రోజు పోలింగ్ కేం ద్రాల వద్ద నిర్వహించాల్సిన విదుల గురించి అవగాహన కల్పించుటకై పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు కర్నాటక రాష్ట్ర పోలీస్ సిబ్బంది తో గౌరవ అడిషనల్ ఎస్పీ మురళీధర్ మరియు సిఐ రాంబాబు, సిఐ వెంకటేశం, యస్.ఐ కాశీనాథ్‌లు పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రూట్ మొబైల్ అధికారులు, ఇంఛార్జి అదికారులు పాల్గోన్నారు.

# మూడవ విడత రాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- మేరినాట్ పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలన





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్28)ః జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓలు, ఎపిఓలు, ఓపిఓలతో పాటు మైక్రో అబ్జర్వర్ల మూడవ విడతర్యాండమైజేషన్ నిర్వహించి పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలాక్సో ల సమక్షంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓ, ఎపిఓ, ఓపిఓ లతో పాటు మైక్రో అబ్జర్వర్ల మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు.అనంతరం మేరీనాట్ పాఠశాల ఆవరణలో చేపట్టిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ రాండమైజేషన్ లో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ల నోడల్ అధికారి రాంబాబు, ఈడీఎం మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార కార్యక్రమాలు నిషేధం

### జిల్లా వ్యాప్తంగా144 సెక్షన్ అమలు

రంగారెడ్డీ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ నియమావళిని అనుసరిస్తూ జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నవంబర్ 28 మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృాఎష్ట్యా జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి , పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్లు తనిఖీ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రై డేగా ప్రకటించడం జరిగిందన్నారు.

# రాష్ట్ర చరిత్రలో ఈ ఎన్నికలు ఎంతో కీలకం

తెలంగాణ జన సమితి
రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 28): పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఓ కుటుంబం చేతిలో బంధి అయిందని, ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో ఎంతో కీలకమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని తుంకిమెట్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరంకుశ పాలన పోవాలంటే ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని, కొడంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. పాలకులకు సొంత ఆస్తులపై, సొంత సంపదపై ఉన్న ప్రేమ ప్రజల బాగోగుల పై లేదని ఆరోపించారు. ఓ వైపు దోపిడి, మరోవైపు నిర్బంధం, అరెస్టులు, కేసులతో అణచివేత ధోరణిలో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతున్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డి రీడిజైన్‌తో వికారాబాద్, నారాయణపేట జిల్లాలకు అన్యాయం జరిగిందనట, ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అబద్ధపు ప్రచారాలతో 1లక్ష 60వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం 80 వేలు మాత్రమే ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

ఇంకా 1లక్ష 94 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీలను పదేళ్లలో ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తారని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను పక్క దోవ పట్టిస్తున్నారన్నారు. ధరణి రాకముందు రాష్ట్రంలో 30 వేల సమస్యలు (కేసులు) ఉన్నాయన్నారు. ధరణి వచ్చిన తర్వాత 20 లక్షల సమస్యలు ఏర్పడ్డాయన్నారు. ఈ ధరణి స్థానంలో దానిని సరి చేస్తూ కొత్త రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కరెంట్ రాదని తప్పుడు ప్రచారం చేస్తుందని, అసలు ఉచిత కరెంట్ మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీయే అన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్‌తో పాటు ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరంకుశ పాలన పోవాలి, పాలకుల దోపిడి ఆగాలని పేర్కొన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగ గోస నుంచి విముక్తి కల్పించాలని నిరుద్యోగులు వారి అమ్మనాన్నలతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండిని చెప్పడం నిరుద్యోగ సమస్యకు నిదర్శనం అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, రాజేశ్‌రెడ్డి, దేశ్యనాయక్, నర్సిములునాయుడు, రమేశ్‌యాదవ్, పండరియాదవ్, మల్లేశ్, బాల్‌రాజ్‌గౌడ్, ఆనంద్‌చారి తదితరులు ఎల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్ల పంపిణీ



విద్యార్థులకు నాసా కిట్లను అందజేస్తున్న ఎంఈఓ

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28): షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నుంచి నాసా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఫరూఖ్‌నగర్ ఎంఈఓ శంకర్‌రాథోడ్ నాసా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. విద్యార్థులు చిన్న తనంనుంచే క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను శ్రద్ధగా వినాలన్నారు. పట్టుదలతో చదివితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. నాసాలో ప్రయోగాలు చేసేందుకు అవకాశాలు రావడం గొప్ప విషయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలన్నారు. అనంతరం నాసా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్, డైరెక్టర్ శ్రీధర్, చైర్మన్ శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, డీన్ తిరుమల్‌రెడ్డి, సీబ్యాచ్ ఇన్‌చార్జి వీరేందర్, నాసా ఇన్‌చార్జి సాయికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

## ★ చివరి రోజు హోరాహోరీగా ప్రచారం ర్యాలీలు



పరిగిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహేశ్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఆర్ఆర్

పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారపర్వం మంగళవారం సాయంత్రం ముగిసింది. చివరి రోజైనా మంగళవారం పరిధి నియోజకవర్గంలో ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు చివరి రోజు వివిధ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలుపొందాలని ప్రధాన పార్టీ అభ్యర్థులు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ.రామ్మోహన్ రెడ్డి జన్మదినం ప్రచారంలోనే కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బీజేపి అభ్యర్థి మారుతి కిరణ్ బూనేటి దోమ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమం చూసి బీ ఆర్ఎస్ ను గెలిపించండి..... పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.... తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు మరో సారి బీ ఆర్ఎస్ పార్టీ కి అవకాశం కల్పించాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కోరారు. మంగళ వారం పరిగి మండల పరిధిలోని నస్కల్, రుక్కుం పల్లి గ్రామంలో బర్కత్ పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి నియోజక వర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ ఎన్నికలలో మరో సారి అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ సాధించిన పార్టీగా బంగారు తెలంగాణకు అడుగులు వేస్తున్న దిశగా పయనిస్తున్న తెలంగాణ రాష్ట్రం లో మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తాం.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పరిగి మండల పరిధిలోని తొండపల్లి చిట్యాల రాపోలు సయ్యద్పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో మోసపూరిత వాగ్దానాలు అవినీతి పరిపాలన కొనసాగిందని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని పేదల ఇళ్లలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.... బిజెపి అభ్యర్థి మారుతి కిరణ్ బూనేటి.... పరిగి నియోజకవర్గంలో ఇన్నేళ్ల పాలనలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారని ఈ ఎన్నికల్లో బీసీ బిడ్డగా ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని పరిగి నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి మారుతి కిరణ్ బూనెటి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



దోమ మండలం కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటి

# కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి ఏ.తిరుపతిరెడ్డి



కాంగ్రెస్ కొడంగల్ ఇంచార్జి ఏ.తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 28): కొడంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి ఏ.తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో బోల్వాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, ఈ సారి ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కొడంగల్ నుంచి రేవంత్‌రెడ్డిని ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటితో గెలిపించి



కొడంగల్ మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

రాష్ట్రానికి పంపించాలని కోరారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొడంగల్ మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొడంగల్ మండలం చిన్ననందిగామ గ్రామ బీఆర్ఎస్ ఉప సర్పంచ్ అంజి, కుమ్మరి వెంకటేశ్ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకుడు దత్తు సమక్షంలో కొడంగల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కట్కం శివకుమార్‌గుప్త, చిట్లపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న చిన్ననందిగామ బీఆర్ఎస్ ఉప సర్పంచ్ అంజి

# తాండూరులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందబోతుంది

- తాండూరు గడ్డ–కాంగ్రెస్ అడ్డ
- ఎమ్మెల్యే మాఫియా గ్యాంగ్ తో పాలన చేశారు
- అందిన మేరకు దోచుకొని దాచుకున్నారు
- కాంగ్రెస్ పార్టీ తాండూరు అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొంది తాండూరు సీటును కైవాసం చేసుకొనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడించారు.ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస పట్ల మొగ్గు చూపుతున్నారని,గెలుపు ఖాయం అని, మెజారిటీని సాధించడం కోసమే అందరూ ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో మంగళవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాటాడుతూ.. తాండూరు ప్రాంతాన్ని రక్షించుకోవలని అందరిలో పట్టుదల పెరిగిందని ఆయన పేర్కొన్నారు.ఇన్ని రోజులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాఫియా గ్యాంగ్‌తో పాలన చేసారని ఆయన వెల్లడించారు.ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, భూ కబ్జా దారులు, గబ్బర్ సింగ్ గ్యాంగ్ టైప్ వాళ్ళు డబ్బుల వసూళ్ల కు పాల్పడ్డారని, ఎక్కడ స్థలాలు కనిపించిన కబ్జాలు చేసారని ,వాటిని తట్టుకోలేకనే ఇప్పుడు ప్రతి ఒక్కరిలో భయం నెలకొన్నది అని ఆయన అన్నారు. ఎన్నికల దృశ్య వివిధ ప్రాంతాల నుండి రెండు వేల మందిని ఎమ్మెల్యే ఇక్కడికి తెప్పించారని,వారు ఎదో అల్లకల్లోలం చేయాలని చూస్తున్నారని తాండూరు ప్రజలు వారికి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కు మరోసారి అవకాశం కల్పిస్తే భూములు కబ్జాలు కావడం, ప్రతి వ్యాపారస్తుల దగ్గర నెలనెల మామూళ్లు వసూలు చేస్తారని, అందరిలో భయం నెలకొన్నదని,ఆ పద్ధతి నుండి బయట పడడానికి కాంగ్రెస్ కు అండగా నిలుస్తున్నారని మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే కు ఒడిపోతానని భయం లేచి బూటకపు మోసపు మాటలు చెప్తున్నారని ఆయన తెలిపారు.



తాండూరు ప్రాంతంలో ఎదో అభివృద్ధి సాదించానని ఎమ్మెల్యే చెప్పుకో వడం విడ్డురంగా ఉన్నదని,పాత నిధుల తోనే అభివృద్ధి చేశాడని ఆయన గుర్తుచే శారు. తాండూరు ప్రాంతాన్ని తను గెలుపొందగానే అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తాండూరు ప్రాంతం ప్రజలు ప్రశాంతంగా ఉండడానికి ముందుకు సాగుతానని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రేపు వేసే ఓటు ద్వారా బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలని మనోహర్ రెడ్డి కోరారు. జనసామి తి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్ మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం రాష్ట్ర సంపాదనను మొత్తం దోచుకుంటున్నారని, ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్ట్ లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, మిగితా అభివృద్ధి పేరిట కూడా దోపిడీ చేసారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మాఫియా పాలన కొనసాగుతుం దని అన్నారు. తెలంగాణ సమయంలో ఉద్యమం చేసిన మాదిరిగా ఇప్పుడు కూడా బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని కోదండరామ్ పేర్కొన్నారు. తాండూరులో ధర్మంకు–అధర్మం కు పోటీ జరుగుతుందని మంచి వ్యక్తి ఐన మనోహర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసామితి పార్టీ నేతలు విఠల్, సోమశేకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిని కల్వ సుజాత, సీనియర్ నేతలు: మురళీకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

★ ఉప్పల్ , మల్కాజ్గిరి, డీఆర్సీ కేంద్రాన్ని పరిశీలించిన ...
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః ఉప్పల్ జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజీ ,రామంతాపూర్ ,భవన్స్ వివేకానంద కాలేజీ ,సైనిక్ పూరి, మల్కాజ్గిరి, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్రూమ్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం.రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా పరిధి లోని ఉప్పల్ ,మల్కాజ్గిరి, పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్, రిటర్నింగ్ అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారులు అభిషేక్ అగస్త్య, రవి కిరణ్ తో కలిసి పోలింగ్ కేంద్రాలనుఆయన పరిశీలించారు. డీఆర్సీ కేంద్రంలో ఉన్న వసతుల వివరాలను రిటర్నింగ్ అధికారులు, అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల



అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం ఉండేలా చూడాలని, వసతులు కల్పించిన అనంతరం పూర్తి వసతులు వుండే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి లు, ఎఈ ఆర్ ఓలు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

● ఊరూరా బోనాలు, బతుకమ్మ, ఎడ్లబండ్ల ర్యాలీలు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం ● వేలాదిగా తరలివస్తున్న మహిళలు, యువత ● అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలుగా ముందుకెళ్తున్న పైలెట్ ● మ్యానిఫెస్టోలోని ప్రతి హామీనీ ప్రజల్లోకి తీసుకెళ్తున్న బీఆర్ఎస్ ● హామీలకు జైకొడుతున్న సబ్బండ వర్ణాలు ● బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు





తాండూర్ రూరల్, మేజర్న్యూస్(నవంబర్28)ఃతాండూరునియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో చివరి రోజుతో బీఆర్ఎస్ పార్టీ జోరు నియోజక వర్గాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలట్ రోహిత్రెడ్డి జెట్ స్పీడ్లో ప్రచారంలో ఊరూరా ప్రచారం నిర్వహించారు.తాండూరు,మండల కరణ్ కొట్ గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశాలను నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అస్త్రాలుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో ముందుకెళ్తున్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలోని ఆయా పథకాలకు సంబంధించిన అన్ని హామీలను బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. పింఛన్లు రూ.6016లకు పెంపు, ఆరోగ్య రక్ష రూ.15 లక్షలకు పెంపు, రైతుబంధు సాయం రూ.16 వేలు, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి అంశాలను ప్రజలకు తెలియజేస్తుండడంతో విశేష స్పందన లభిస్తున్నది. అభివృద్ధి, సబ్బండ వర్ణాల సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం, మూడోసారి రానున్నది బీఆర్ఎస్ పార్టీయేనంటూ ప్రచారంలో పాల్గొన్నారు. తాండూరు నియోజకవర్గాల్లోని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వందలాదిగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరెంట్ కోడ్ గ్రామంలో సమావేశం నిర్వహించారు పైలట్ రోహిత్ రెడ్డి ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు తప్పవు అన్నారు రైతులకు రైతు బీమా రైతుబంధు అందించడం కాంగ్రెస్ నుండి కాదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీణ హేమంత్ కుమార్, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి, బోయ అశోక్ కుమార్, శివ కిషోర్,సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మా నాన్నను ఆశీర్వదించండి

● మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ కూతురు అనన్య చేతన్ ● మర్పల్లి మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనన్య చేతన్

మర్పల్లి,మేజర్న్యూస్(నవంబర్28): ఎమ్మెల్యేగా మా నాన్నను ఆశీర్వదించండి అంటూ వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య చేతన్ అన్నారు.మంగళావారం మర్పల్లి మండలంలోని బుచన్పల్లి,జాజిగుబ్బడి తాండ,మర్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్లో ఇటీవల సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం లేనివాడి పొట్టగొట్టి ఉన్నోడికి పంచి పెడుతుందని అన్నారు.నిరుపేదలు నిరుపేదలుగానే మిగిలిపోతున్నారని తెలిపారు. సామాజిక న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని



కాంగ్రెస్ పథకాలను మహిళకు వివరిస్తున్న ప్రసాద్ కుమార్ కుతూరు అనన్య చేతన్.

ఆమె కోరారు.కావున ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి మా నాన్న ప్రసాద్ కుమార్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నాం

★ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనిల్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు అనిల్.

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 28): వికారాబాద్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ఓటమి ఖాయమైందనే భయంతోనే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయించడం సిగ్గుచేటని కోటపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ అన్నారు. మంగళవారం కోటపల్లి మండల పరిధిలోని కరీంపూర్ గేటు వద్ద ఫంక్షనల్ లో అనిల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతో టిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం పై ప్రసాద్ కుమార్ కొంతమందిని పంపి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఇది కాంగ్రెస్ కు అలవాటుగా మారింది అన్నారు. టిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. అనవసరంగా వికారాబాద్ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ కార్లను ఆపే కార్లలో మద్యం డబ్బులు ఉన్నాయా అంటూ చెక్ చేయడం వీరికి ఏం సంబంధం అన్నారు. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చే క్రమంలో ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేసి రైతులకు రైతుబంధు రాకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి తెలుసుకున్నారు అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని అనుకుంటే కాంగ్రెస్ నాయకులు లేనిపోని గొడవలకు దిగుతున్నా రన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని ఇది గుర్తించుకోవాలని అన్నారు. నిన్న రాత్రి జరిగిన దౌర్జన్యానికి వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరు ఎన్ని దౌర్జన్యాలు చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షుడు హాజీ, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ 20 వేల మెజార్టీతో గెలవడం కాయం

★ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి



మోమిన్పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ 20 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన సూర్య దినపత్రిక విలేకరితో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో బిఆర్ ఎస్ పార్టీ రైతులను మోసం చేస్తుందన్నారు ఎన్నికలవేల రైతుబంధు ఇస్తామని సాధ్యం కానీ హామీలు ఇస్తూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇన్ని రోజులు ఇవ్వని రైతుబంధు ఇప్పుడు ఇవ్వాలని తొందర పెట్టడం సమంజసం కాదన్నారు ఎన్నికల కమిషనర్ కు దరఖాస్తు పెట్టినప్పుడు ఎలక్షన్ కమిషన్ రైతుబంధు ఎన్నికల సమయంలో ఇవ్వకూడదని చెప్పారు హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో చెప్పడంతో ఆయన వ్యాఖ్యలను పరిగణంలోకి తీసుకొని రైతుబంధు నిలిపి వేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు 15 వేలు కౌలు రైతుకు 15 వేలు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇస్తామని ఆయన తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణ ప్రజల కు వరం లాంటిదని చెప్పారు. అధికార పార్టీ ఎన్నికల మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మస్థితిలో లేరని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.